





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 1 ఆగస్టు 2025


## గండి చెరువు వాగులో కబ్జాలు...
## అధికారుల మౌనం ప్రశ్నార్థకం



✦ వాగుల్లో కొనసాగుతున్న నిర్మాణాలు... అధికారుల నిర్లక్ష్యం ✦ వాగుల్లో అక్రమ కట్టడాలు ✦ పర్యావరణానికి ముప్పు ✦ వాగు తీర... నిర్మాణాలపై ప్రజల ఆగ్రహం ✦ అక్రమ నిర్మాణాలకు వాగులు బలి కావాలా... ✦ వానలు పెరిగితే వాగు ప్రవాహం.. ✦ మధ్యలో ఉన్న నిర్మాణాల పరిస్థితి ఏమిటి...ఇరిగేషన్ శాఖ ఉన్నదా.... లేదా? ✦ వాగుల్లో నిర్మాణాలపై... హైడ్రా కొరడా రులిపిస్తుందా... లేదా వేచి చూద్దాం

మిగతా 5లో

## రైతుల నడ్డి వీడుస్తున్న ఫర్టిలైజర్ యజమానులు

### : అధిక ధరలకు మందులు 20-20 డిఏపీలు విక్రయాలు

### - తూతూ మంత్రంగా వ్యవసాయ అధికారుల తనిఖీలు

### -ఫిర్యాదులు అందాయి చర్యలు తీసుకుంటాం వ్యవసాయ అధికారి చైతన్య







మిగతా 4లో

## గంజాయి సాగు చేసిన నిందితునికి ఐదేళ్ల జైలు
## సంగారెడ్డి జిల్లా కోర్టు సంచలన తీర్పు



మిగతా 8లో

## అక్రమ వెంచర్లపై అధికారుల మౌనం ఎందుకు?
## -అనుమతులు లేకుండానే భారీ స్థాయిలో నిర్మాణాలు



మిగతా 3లో

# సిద్దిపేటలో సూపర్ స్పెషాలిటీ సయాన్ క్యాన్సర్ కేంద్రం ప్రారంభం




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రముఖ క్యాన్సర్ కేర్ సంస్థ సయాన్ క్యాన్సర్ క్లినిక్స్ సిద్ధిపేటలో తొలి సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ కేంద్రాన్ని గురువారం రోజున ప్రారంభించింది. హైదరాబాద్‌కు దూరంగా ఉండే రోగులకు స్థానికంగా అత్యాధునిక క్యాన్సర్ చికిత్స అందించాలనే లక్ష్యంతో ఈ క్లినిక్‌ను ఏర్పాటు చేసినట్లు సంస్థ వ్యవస్థాపకులు , మేనేజింగ్ డైరెక్టర్ సోనాలి శ్రుంగరం వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ, శస్త్రచికిత్స, రేడియేషన్ థెరపీ, ఎముక మజ్జ మార్పిడి, మాలిక్యులర్ డయాగ్నస్టిక్స్, ఆంకోఫార్మసీ, జన్యు పరీక్షలతో సహా క్యాన్సర్ సంబంధిత పూర్తి వైద్యం అందుబాటులోకి రానుందన్నారు. 15 మందికి పైగా అనుభవజ్ఞులైన ఆంకాలజీ నిపుణుల బృందం చికిత్సలో పాల్గొంటుందన్నారు. అదనంగా స్క్రీనింగ్, సైకో ఆంకాలజీ, న్యూట్రిషన్ కౌన్సెలింగ్ వంటి సేవలు కూడా ఇందులో భాగమవుతాయని పేర్కొన్నారు. ట్యూమర్ బోర్డు ఆధారిత చికిత్స పద్ధతి ద్వారా మెట్రో నగరాల్లో లభించే చికిత్సా ప్రమాణాలు ఇప్పుడు సిద్దిపేటవాసులకు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు.

సిద్దిపేట పరిసర ప్రాంతాల క్యాన్సర్ రోగులలో దాదాపు 80 శాతం మంది హైదరాబాద్‌కు ప్రయాణిస్తూ భారీ ఖర్చులు భరించాల్సి వస్తోందన్నారు. ఈ



తరహా ఇబ్బందులను తొలగించేందుకే ఈ సెంటర్‌ను ప్రారంభించామని చెప్పారు. రోగుల ఇంటి గుమ్మానికి సమీపంగా మెట్రో స్థాయి చికిత్సను అందిస్తూ, ఒక సమగ్ర ఆంకాలజీ పర్యావరణాన్ని సయాన్ సృష్టించనుందని పేర్కొన్నారు.

# ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలి : డీఎంహెచ్వో డాక్టర్ సిహెచ్ ధనరాజ్



సిద్ధిపేట రూరల్, మేజర్ న్యూస్: ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని డీఎంహెచ్వో డాక్టర్ సిహెచ్ ధనరాజ్ అన్నారు. గురువారం పుల్లూరు, నారాయణరావుపేట, చింతమడక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పనితీరును పరిశీలించారు. అనంతరం ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు, ఫార్మసీ గదిలోకి వెళ్లి మందుల నిల్వలు అత్యవసర మందులు అందుబాటులో ఉన్న విషయాన్ని ఫార్మసీ ఆఫీసర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని, వ్యాధుల తీవ్రతను బట్టి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కుక్క కాటు, పాము పాముకాటుకు సంబంధించిన వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని, పాటించని ఉద్యోగస్తులపై చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వినోద్ బాబ్జి, డాక్టర్ బాపురెడ్డి, డాక్టర్ భాస్కర్, సిబ్బంది నవీన్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



# ఎన్నికల ముందు 'సర్పంచ్ ఆశలు' గ్రామాల్లో హడావిడి

**స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ - నేతల ప్రచారం, పంచాయతీల్లో ముందస్తు కదలికలు - ప్రజల్లో ఆసక్తికర చర్చ**

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ ఆశావహులు ఇప్పటికే రాజకీయ రంగంలో దూసుకెళ్తున్నారు. పండుగలు, పుట్టినరోజులు, సామాజిక సేవల పేరిట గ్రామాల్లో హడావిడి పెంచారు. తమకు అనుకూల రిజర్వేషన్ వస్తుందంటూ కొందరు ప్రచారంలో బిజీగా ఉంటే, మరికొందరు పార్టీల అధిష్టానంతో టచ్‌లో ఉన్నామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అసలు ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయి? రిజర్వేషన్లు ఎలా ఉంటాయి? ఎవరికి అనుకూలంగా ఉండబోతుంది? అనే అంశాలపై ఇంకా స్పష్టత లేకపోయినా ఈ ముందస్తు రాజకీయం, ప్రజల్లో చర్చనీయాంశమైంది. రాజకీయాల పట్ల ఈ అంతటి వ్యామోహం ఎందుకు? అభ్యర్థులు ముందుగానే తమను ప్రజలకు పరిచయం చేసుకోవాలన్న ఉద్దేశమా? లేక పార్టీలో ఆధిపత్యం చూపించాలన్న ఆత్మవిశ్వాసమా? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.




## ఉద్యోగ జీవితం ముగిసినా సేవలకు ముగింపు లేదు : సంగారెడ్డి పోలీసు శాఖలో పదవి విరమణ వేడుక



సంగారెడ్డి మేజర్ న్యూస్: ఉద్యోగ జీవితం ఒక దశలో ముగిసినా, అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవి విరమణ పొందుతున్న అధికారులు ు అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎ. సంజీవ్ రావు, ఎస్ఐ యాదవ్ రెడ్డి, ఆర్ఎస్ఐ అలీముద్దీన్, ఏఎస్సై అజీముద్దీన్ లను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...**

సంజీవ్ రావు గారు 1995లో ఎస్ఐగా చేరి, నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో ధైర్యంగా విధులు నిర్వహించారని, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, లా అండ్ ఆర్డర్ పట్ల ఆయనకు ఉన్న పట్టుదల ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ విభాగంలో ఆయన అందించిన సమాచారం ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. రాష్ట్ర ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం ఆయన సేవలకు నిదర్శనమన్నారు. యాదవ్ రెడ్డి, అలీముద్దీన్, అజీముద్దీన్ లు 1983లో కానిస్టేబుల్స్‌గా చేరి, 42 ఏళ్ల సేవా కాలంలో వివిధ స్థాయిల్లో ఉత్తమ విధులను నిర్వర్తించారని, ఫింగర్ ప్రింట్, క్రైమ్, విఐపీ సెక్యూరిటీ వంటి విభాగాల్లో విశేషంగా సేవలందించారని ఎస్పీ వివరించారు. ఎలాంటి రిమార్క్ లేకుండా పదోన్నతులు సాధించడం వారి నిష్ఠకు నిదర్శనమన్నారు. రాజకీయంగా లేదా వృత్తిపరంగా మారిన కాలంలో కూడా వారు పోలీసు శాఖ ప్రతిష్టను నిలబెట్టారని, రిటైర్మెంట్ అనంతరం వారి బెనిఫిట్స్ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో ఆయురారోగ్యాలతో కుటుంబసభ్యులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. వీడ్కోలు సభలో డీఎస్పీ శ్రీనివాసరావు, అడ్మిన్ అధికారి కళ్యాణి, ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, ఇతర అధికారులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు జన్మదిన వేడుకలు




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మావురం రాజు జన్మదిన వేడుకలను మెదక్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి సమక్షంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంటారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని భగవంతుని కోరుకుంటున్నాను అన్నారు. మావు రం రాజు మాట్లాడుతూ నాపై ప్రేమాభిమానాలు చూపి నాకు దీవెనలు అందించిన తిరుపతి రెడ్డి అన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట ఉపాధ్యక్షుడు పడాల సతీష్,ఏడుపాయల మాజీ చైర్మన్ బాలగౌడ్.కూర్తివాడ మాజీ సర్పంచ్ శ్రీను.బిఆర్ఎస్వి మెదక్ జిల్లా నాయకులు గంజి నవీన్.గోపీని సాయి. పంపరి నగేష్, సంగు స్వామి, మల్లేశం , వంశీ ,శివ, మహేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరే ప్రతి పేషెంటుకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలి : జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య వైద్యాధికారులను ఆదేశాలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... కంది మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ గురువారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా? అందరూ విధులకు హాజరయ్యారా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, సిబ్బంది హాజరు వివరాలను, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సర్వే, నివేదికల రిజిస్టర్లను తనిఖీ చేశారు . ఆసుపత్రిలో రోజూ వచ్చే ఓపి పేషెంట్ల సంఖ్య, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. అలాగే రోగులకు ఇచ్చే మందుల చీటీలను అర్థమయ్యే రీతిలో వ్రాయాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న బెడ్ల సంఖ్య, నెలవారీగా జరిగే డెలివరీల గణాంకాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మెడిసిన్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, మందుల అందుబాటులో ఉండి, అవసరమైన సమయంలో చికిత్స అందించాలని స్పష్టంగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనిచేయాలని ఆమె తెలిపారు. ఈ తనిఖీలో స్థానిక వైద్య సిబ్బంది,తదితరులు





కొరత లేకుండా ముందుగానే సరఫరా చేసుకోవాలన్నారు. వైద్యులు ప్రజలకు తెలిపారు. తనిఖీల సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో కూడా కలెక్టర్ ప్రజలకు మంచి వైద్యం అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం నిబద్ధతతో పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లపై అధికారుల మౌనం ఎందుకు?

## -అనుమతులు లేకుండానే భారీ స్థాయిలో నిర్మాణాలు






కొండాపూర్, మెజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలో సుమారు 1000 ఎకరాల లో గత ఐదు సంవత్సరాలుగా పూర్తి అనుమతులు లేకుండానే వెంచర్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. నిబంధనల ప్రకారం లేని వెంచర్లు. జిల్లా స్థాయి అధికారుల దృష్టికి వచ్చినప్పటికీ ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది.

- *అనుమతుల్లేని గేటెడ్ కమ్యూనిటీలు*
- *ఒక్క వెంచర్ కూడా గ్రేటెడ్ కమ్యూనిటీ అనుమతులతో లేదు*
- *విద్యుత్ కనెక్షన్లు, అనుమతులు చకచకా*
- *డిటిసిపి అనుమతులు ఏ విధంగా ఉన్నాయి*

- *నిర్మాణాలు ఏ విధంగా జరుగుతున్నాయి*
- *గ్రామ పంచాయతీకి 10 శాతం భూమి కేటాయింపు*
- *అన్ని వెంచర్లు చేస్తున్నాయా*
- *రైతులకు తీవ్ర ఇబ్బందులు*
- *ప్రహరీ గోడలతో రైతులకు తమ పొలాల వద్దకు వెళ్లే మార్గం లేకుండా బంద్*
- *ఇరిగేషన్ కాలువల మీద నిర్మాణాలు - నీటి సరఫరాకు ఆటంకం*
- *అక్రమంగా మట్టి తవ్వకాలు, అనుమతులు లేకుండానే*
- *ఫిర్యాదులకూ స్పందించని జిల్లా అధికారులు*
- *గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులు నమోదు అయినా చర్య శూన్యం*
- *జిల్లా పంచాయతీ, డిటిసి, శాఖలు మౌనంగా ఉండటం గమనార్హం*
- *"కలెక్టర్ కు నివేదిక పంపాం" అనే జవాబుతో వాయిదా*
- *గతంలో పత్రికలలో వచ్చిన కథనాలపై స్పందన లేకపోవడం*
- *అనుమతుల్లేని ఈ వెంచర్ల వెనుక*
- *ఉన్న రాజకీయ అండ ఎవరిది?*
- *రెవెన్యూ, పంచాయతీ, డిటిసి శాఖలు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు?*
- *స్థానిక ప్రజల ఆరోపణలపై స్వతంత్ర విచారణ ఏనాడైనా జరుగుతుందా?*



అక్రమ వెంచర్లపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నది రైతులు ప్రజలు కోరుతున్నారు

# రోడ్డు కబ్జా చేశారా?

**- మంజీరానగర్‌లో అపార్ట్‌మెంట్ నిర్మాణంపై ఆరోపణలు**



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని 37వ వార్డుకు చెందిన మంజీరా నగర్‌లో ఒక అపార్ట్‌మెంట్ నిర్మాణం చుట్టూ వివాదం రాజుకుంది. అభివృద్ధి పేరుతో చేపట్టిన నిర్మాణం 10 ఫీట్లు రోడ్డు మీదకే చొచ్చుకెళ్లిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండానే నిర్మాణం జరుగుతోందని, రోడ్డు పక్కనే ఉండే పార్కింగ్ స్థలాన్ని కూడా ఆక్రమించారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "రోజూ నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నాం. వాహనాలు వెళ్తే ఆపే చోటే లేదు. అధికారుల స్పందన లేకపోవడంతో కబ్జా మరింత వేగంగా జరుగుతోంది," అని ఒక కాలనీవాసి వాపోయారు.



**అధికారుల మౌనం....**

కనీసం అనుమతులు ఉన్నాయా? సైట్ వెరిఫికేషన్ జరిగిందా? అనే విషయాలపై టౌన్‌ప్లానింగ్ విభాగం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థల పరిశీలన జరపాలని, తప్పులు ఉంటే నిర్మాణాన్ని నిలిపివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్సీ జాబితాలో రజకులకు చోటు కల్పించాలని లోక్ సభలో గలమెత్తిన... ఎంపీ సురేష్ షెట్కార్

పటాన్ చేరు మేజర్ న్యూస్ : రజకులకు ఎస్సీ జాబితాలో,అమలుపై ,రజక సంఘం,తరపున ఇచ్చిన లేఖకు సానుకూలంగా స్పందించి,ఈ అంశాన్ని లోక్సభలో ప్రస్తావించిన ఎంపీ సురేష్ షట్కార్. రజకుల ఆత్మ గౌరవాన్ని పరిరక్షిస్తూ ప్రతి రజక కుటుంబానికి, న్యాయం చేకూర్చే దిశగా స్ఫూర్తిదాయకంగా, నిలుస్తుందని, ఆయన అన్నారు.

రజకులకు వెంటనే న్యాయం జరిగేలా,లోక్సభలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ పార్లమెంటు వేదికగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.సంగారెడ్డి జిల్లా అధ్యక్షు లు కృష్ణంగారి జితయ్య మాట్లాడుతూ...స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నేటికి ఎన్నోసార్లు ఆయా, రాష్ట్ర ప్రభుత్వాలు, అక్కడి రజకులను ఎస్సీ జాబితాలో, చేర్చాలని అంశంపై, కేంద్రానికి సిఫార్సు , చేస్తూనే ఉన్నారు, అయినా తిరిగి రాష్ట్రాలకే పంపించడం జరుగుతుంది.ఉదాహరణకు గతంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ,చతిస్గడ్, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు సిఫార్సు చేసిన, కేంద్రం ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. రజకులు పుట్టుక, నుండి చావు వరకు, అన్ని రకాల కార్యక్రమాలు చేస్తున్న, కులవృత్తికి అంటరానితనంతోనే కూడి ఉన్నదని ఆయన అన్నారు. లోక్సభలో రజకుల రిజర్వేషన్ల అమలు విషయంలో గలమెత్తిన ఎంపీ సురేష్ షట్కర్ కి సంగారెడ్డి జిల్లా రజకుల తరపున అభినందనలు తెలిపారు.

# ముఖ గుర్తింపుతో హాజరు

**: సంగారెడ్డి మున్సిపాలిటీలో నూతన విధానం ప్రారంభం**



సంగారెడ్డి, మేజర్ న్యూస్: : సంగారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయంలో పారదర్శకత పెంపొందించేందుకు నూతన విధానాన్ని చేపట్టారు. సిబ్బంది హాజరు వ్యవస్థలో మార్పులు చేస్తూ... ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్) విధానాన్ని అమలు చేస్తున్నారు.

కార్యాలయంలో పనిచేస్తున్న సుమారు 200 మంది ఉద్యోగులు ఉదయం 10:30 గంటలకు విధులకు హాజరవుతుండగా, సాయంత్రం 4 గంటలకు తిరిగి వెళ్లే సమయంలో ముఖ గుర్తింపు ద్వారా హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది.

**సమయపాలనకు బలమైన పద్ధతి:**

ఉద్యోగుల్లో సమయపాలనను పెంపొందించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొత్త విధానం ద్వారా ఎవరు ఎప్పుడు హాజరయ్యారు, ఎన్ని గంటలు పనిచేశారు అన్నదాని పై ఖచ్చితమైన రికార్డు ఉంచవచ్చని పేర్కొన్నారు.

ఈ విధానం ద్వారా పారదర్శకత పెరిగి, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలందిస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి..

**నిహారిక ఫౌండేషన్ ప్రతినిధి నిరుపమా రావు**

పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ :పెద్ద శంకరంపేట లోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో గురువారం విద్యార్థినులకు నిహారిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ ప్రతినిధి నిరూపమ రావు సానిటరీ ప్యాడ్స్ అందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మెదక్ జిల్లాలోని పాపన్నపేట్, కొల్చారం, టేక్మాల్, శంకరంపేట కేజీబీవీపీలలో విద్యార్థులకు ఈ కిడ్స్ అందజేసినట్లు వారు వివరించారు.. సుమారు 380 మంది బాలికలకు ఒక్కొక్కరికి ఆరు ప్యాకెట్లు ( 48 ప్యాడ్స్) చొప్పున (4నెలలు) ఆగస్టు , సెప్టెంబర్ , అక్టోబర్ ,నవంబర్ , నెలకు సరిపడ అందించడం జరిగింది. అనంతరం పిల్లలకు ఆరోగ్యము మరియు పోషకాహారం వ్యక్తిగత పరిశుభ్రత అంశాల గురించి వివరించడం జరిగింది. మరల 3నెలలు తరువాత ప్యాడ్స్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే జి వి బి ప్రిన్సిపాల్ విజయ.. ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు..



# షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామంతపూర్ లో 2025 – 26 విద్యా సంవత్సరంలో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో 3 గురికి (హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేటలో 2 సీట్స్ మరియు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతపూర్ లో 1 సీట్ ) విద్యార్థిని విద్యార్థుల ప్రవేశము కొరకు దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టి. అఖిలేష్ రెడ్డి , ఉప సంచాలకులు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు తేది :01-06-2018 నుండి 31-05-2019 లోపు జన్మించినవారై ఉండవలెను ఆసక్తి గల వారు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారము నింపి రెండు ఫోటో లతో పాటు సంబందిత తహసిల్దార్ చే దృవీకరించబడిన మీ సేవ నుండి పొందిన కులము మరియు ఆదాయము నివాస దృవీకరణ సర్టిఫికేట్ మరియు విద్యార్థి పుట్టిన తేది దృవీకరణ పత్రముతో పాటు తల్లి తండ్రుల యొక్క సంవత్సర ఆదాయము గ్రామ పరిదిలో రూ.1.50,000/-, పట్టణ పరిదిలో రూ.2,00,000/- మించి ఉండరాదు. ఒరిజినల్ దృవీకరణ పత్రములు విడిగా జతపరచవలయును.దరఖాస్తు ఫారములు ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ 1వ అంతస్తు, ఉప సంచాలకులు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయము, సంగారెడ్డి జిల్లా , కార్యాలయపు పని వేళలో ఉచితంగా పొందవచ్చని తెలిపారు . దరఖాస్తులను తేది:- 08-08-2025 సాయంత్రం 5.00 గంటల వరకు ఉప సంచాలకులు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయములో స్వీకరించబడును. అదే విదంగా తేది: 11-08-2025 రోజున మధ్యాహ్నం 12.00 గంటలకు జిల్లా కలెక్టర్ సంగారెడ్డి గారి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల తల్లి తండ్రుల సమక్షములో , ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో డ్రా తీసి ఎంపిక చేయబడును .ఈ అవకాశామును జిల్లా షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు సద్వినియోగం చేసుకోగలరని టి. అఖిలేష్ రెడ్డి , ఉప సంచాలకులు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కోరారు.



# పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి
## : జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య
### : కంది పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

కంది సూర్య మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కంది మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా? విధులకు హాజరయ్యే పరిస్థితి ఎలా ఉంది?" అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. రోగుల రిజిస్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్లు, ఆరోగ్య



సర్వేల నివేదికలు, ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించారు. ఆసుపత్రిలో రోజువారీ ఓపీ, ఐపీ పేషెంట్ల సంఖ్య, డెలివరీల గణాంకాలు, బెడ్ల లభ్యత తదితర అంశాలపై వివరాలను సేకరించారు. రోగులకు ఇచ్చే మందుల చీటీలను సులభంగా అర్థమయ్యే విధంగా రాయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన మెడిసిన్లు ముందుగానే నిల్వ చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో మందుల కొరత కలగకుండా చూడాలని సూచించారు. ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందేలా వైద్యులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని స్పష్టంగా తెలియజేశారు.



తనిఖీల సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి, అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజల ఆరోగ్య సంరక్షణలో నిబద్ధతతో పని చేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ తనిఖీలో స్థానిక వైద్య సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మూతబడిన పాఠశాలలపై సమీక్ష
## :జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు

కొండాపూర్ మండలంలోని కుతుబ్షాయి పేట. బ్రహ్మంగారి తండా, తమ్మల్ బాయ్ తండాలను జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించారు. మూతబడిన పాఠశాలల పరిస్థితిని గమనించి, స్థానిక టీచర్ తో చర్చించారు. కుతుబ్షాయిపేట లోని 5 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలు మల్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఒకరు చదువుతుండగా . ప్రైవేట్ పాఠశాలకు నలుగురు వెళ్తున్నట్టు తెలియజేశారు. బ్రహ్మంగారి తండాలో ఐదు మంది విద్యార్థులు,





తమ్మల్ బాయ్ తండాలో నలుగురు ప్రైవేట్ పాఠశాలలో ఒకరు చదువుతున్నారని తెలిపారు. అనంతరం కేజీబీవీ కొండాపూర్ పాఠశాలలో పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులతో సమావేశమై, బోధన, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్, టీచింగ్ డైరీ, తల్లిదండ్రుల సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఎంఈఓ దశరథ్. ఆయా పాఠశాలల ఉ పాధ్యాయులు. అంగన్వాడి టీచర్లు ఉన్నారు.

# అక్రమ రవాణా కాకుండా పకడ్బందీగా పర్యవేక్షణ చేయాలి
## : జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో వివిధ రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రతి వాహనదారునీ ప్రాణాలు ముఖ్యమని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు.గురువారం రోజున సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగ నివారణకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....

జిల్లాలో రాజీవ్ రహదారి వెంబడి అతి ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న కొన్ని బ్లాక్ స్పాట్ లో గుర్తించిన ఎడల వాటికి సంబంధించిన ఎస్టిమేట్ వేసి అన్ని డాక్యుమెంట్లు తయారుచేసి తన వద్దకు తీసుకురావాలని ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు రోడ్లపై రావడం మూలంగా వాహనదారులకు అడ్డుగా ఉన్నందున వాటిని తొలగించాల్సిందిగా, అనధికార కట్టింగ్స్ మూసివేయాలని, వివిధ గ్రామాల నుండి రాజు రహదారి కలిసే ప్రాంతంలో జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు, క్లోనింగ్, చౌరస్తాలలో బ్లీంకింగ్ లైట్స్ అమర్చాలని హెచ్ కె ఆర్ అధికారులకు తెలిపారు. అవసరమైన చోట్ల సీసీ కెమెరా బిగించాలని, ఎక్కువగా మూలమలుపు ఉన్న ప్రాంతంలో కొన్ని గుర్తించిన స్పాట్లను రోడ్డు విస్తీర్ణం పెంచేందుకు భూ సేకరణ చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు తెలిపారు.

మున్సిపాలిటీలలో ఎక్కువగా జనాలు సంచరించే ప్రాంతాలలో భద్రత ఏర్పాట్లు చేయాలని, రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రతి ఒక్కరి భద్రత ముఖ్యమని తెలిపారు. జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణా అరికట్టడానికి అందరూ అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రెగ్యులర్గా ధాబాలు, వివిధ పరిశ్రమలు, ఇటుక భట్టీలు పలు ప్రాంతాల్లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన లేబర్ మత్తు పదార్థాలు వాడకుండా , అక్రమ రవాణా చేయకుండా తరచూ పర్యవక్షణ చేయాలని పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులకు తెలిపారు. పాఠశాల ,కళాశాలల చుట్టూ 100 యార్డ్స్ పరిధిలో దుకాణాల్లో పొగాకు , మత్తు పదార్థాలు విక్రయించినట్లయితే వెంటనే పోలీస్ అధికారులకు తెలుపాలని డీఈఓ కి తెలిపారు. మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలు గూర్చి ప్రజలకు, విద్యార్థులకు, యువతకు తెలిసేలా అవేర్నెస్ సదస్సులు నిర్వహించాలనీ సూచించారు.

ఈ సమావేశంలో ఏసీపీలు రవీందర్ రెడ్డి, సదానందం, నర్సింలు, ఎక్సైజ్




సూపర్డెంట్ శ్రీనివాస మూర్తి, ఆర్ అండ్ బి డిఈ వెంకటేశం, డిఎం అండ్ హెచ్ ఓ ధనరాజ్, డీఏవో స్వరూప రాణి, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, డి డబ్ల్యు ఓ లక్ష్మీకాంత్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ, నేషనల్ హైవే–హెచ్ కె ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నడ్డి వీడుస్తున్న ఫర్టిలైజర్ యజమానులు
## : అధిక ధరలకు మందులు 20-20 డిఏపీలు విక్రయాలు
- తూతూ మంత్రంగా వ్యవసాయ అధికారుల తనిఖీలు
-ఫిర్యాదులు అందాయి చర్యలు తీసుకుంటాం వ్యవసాయ అధికారి చైతన్య






పుల్కల్ మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పుల్కల్ లో ఫర్టిలైజర్ యజమానులు చదువురాని రైతులను ఆసరాగా చేసుకుని తప్పుడు బిల్లులు ఇస్తూ బిల్లులో ఒక పేరు రాసి మసాలా సంచి వేరొకటి ఇవ్వడం జరిగింది పత్తికి పిచికారీ చేసే మందులు సైతం ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు పుట్టగొడుగుల మండల కేంద్రంలో ప్రైవేట్ ఫర్టిలైజర్స్ ఏర్పరచుకొని దొరికిన కాడికి దోసుకుంటున్నారు రైతుల నోట్లో మట్టి కోడుతున్నారు అనుభవం లేని ఫర్టిలైజర్ యజమానులు ఏ మందు పిచికారి చేయాలో అనుభవం లేకున్నా రైతులకు లేనిపోని మందులు అంటగట్టి పంటలు నష్టపోయిన సంఘటనలు కూడా మండల కేంద్రంలో జరిగాయని రైతులు తెలిపారు. లక్ష్మీ వెంకటేశ్వర పర్టీ పట్టి లైజర్ యజమాని అందిన గాడికి దోచుకుంటూ చదువురాని రైతులకు ఉద్దెర పేరుతో మందులు విక్రయించి మళ్లీ అతనికి వచ్చిన రేట్లు డబల్ బుక్ లో రాసుకుని వసూలు చేస్తున్నారు అని రైతులు తెలుపుతున్నారు అయినా అందులో ఇప్పటివరకు వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం విడ్డూరం సాయిరాం పర్టీ లైజర్ యజమాని అయితే ఏకంగా రైతులకు చదువురాని వారికి మసాలా సంచి ఒకటి ఇచ్చి బిల్లులో వేరొక పేరు రాస్తుండడంతొ రైతు ఏకంగా వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేశారు రైతులపై ఎంత క్రూరత్వం చూపెడుతున్నారో కంటికి కనబడుతుంది 15 రోజుల క్రితం ఒక రైతుకు బిల్లులో ఒక రేటు వేసి డబ్బులు ఇంకో విధంగా వసూలు చేస్తే వ్యవసాయ అధికారులకు సమాచారమిచ్చి ఫిర్యాదు చేశారు ఎంక్వయిరీ కూడా జరిపారు అధికారులు తూ తూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ ఫర్టిలైజర్ యజమానులకు అండగా నిలుస్తున్న వ్యవసాయ అధికారులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా సోకాజ్ నోటీసులతో సరిపెడుతున్నారు పిట్ల యాదయ్య అనే రైతు సాయిరాం పర్టిలేజర్ యందు 1300 కొన్న సంచిని బిల్లులో వేరే పేరు రాసి ఇవ్వడం జరిగింది దీనిపై వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు అధికారులు అమాయకులైన రైతుల వైపు ఉంటారో లేక పర్టీ లైజర్ యజమానులకు కాపాడుతారొ అని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు రైతుల పట్ల కనికరం చూపెట్టి రైతుల మేలు కోసం ఫర్టిలైజర్ పై ముమ్మరంగా తనిఖీలు చేసి చర్యలు తీసుకున్నారని రైతులు కోరుతున్నారు.

# గండి చెరువు వాగులో కబ్జాలు... అధికారుల మౌనం ప్రశ్నార్థకం

✦ వాగుల్లో కొనసాగుతున్న నిర్మాణాలు... అధికారుల నిర్లక్ష్యం ✦ వాగుల్లో అక్రమ కట్టడాలు ✦ పర్యావరణానికి ముప్పు ✦ వాగు తీర... నిర్మాణాలపై ప్రజల ఆగ్రహం ✦ అక్రమ నిర్మాణాలకు వాగులు బలి కావాలా... ✦ వానలు పెరిగితే వాగు ప్రవాహం.. ✦ మధ్యలో ఉన్న నిర్మాణాల పరిస్థితి ఏమిటి...ఇరిగేషన్ శాఖ ఉన్నదా.... లేదా? ✦ వాగుల్లో నిర్మాణాలపై... హైడ్రా కొరడా ఝళిపిస్తుందా... లేదా వేచి చూద్దాం

పటాన్ చేరు మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండల పరిధిలోని గండి చెరువు వరద, వాగుని పూడ్చి నిర్మాణాలు జరుపుతున్నారు. గండి చెరువు అలుగు నిత్యం పారుతూనే ఉంటుంది. అలాంటి ఆలుగు నీరు వచ్చే, వరద, వాగును పూడ్చి నిర్మాణాలు జరుపుతున్న పరిశ్రమలు, ఓ వైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,చెరువులు కుంటలను కాపాడేందుకు, తీవ్ర ప్రయత్నాలు చేస్తుంటే,మరోవైపు అక్రమణదారులు కబ్జాలు చేస్తున్నారు. అమీన్ పూర్ మండల కేంద్రంలోని గండిగూడెం , గండి చెరువు వాగు కనుమరుగవుతుంది. గండి చెరువు నుంచి మరొక చెరువుకి, అనుసంధానంగా ,ఉన్న కాలువల ద్వారా వివిధ చెరువుల్లోకి నీరు ప్రవహిస్తుంది. కాబట్టి, సుల్తాన్పూర్, కిష్టారెడ్డిపేట్ ,పటేల్ గూడా, చెరువులు నిండుకుండలా దర్శనమిస్తాయి.





**పర్యావరణ నిబంధనల ఉల్లంఘన:**

వాగుల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ నిబంధనలు, నీటి పరిరక్షణ చట్టాలు ఉల్లంఘించబడుతున్నాయి, 9 మీటర్ల వెడల్పుతో ఉన్న వాగు, నాలుగు మీటర్ల వెడల్పు దర్శనమిస్తుంది. నిర్మాణాల వల్ల వాగుల్లో నీటి ప్రభావం నిలిచిపోతే,వరదలకు చేరువు నిండి కట్ట ధ్వంసం అయ్యే అవకాశం ఉంది.

గండి చెరువు, పై భాగాన అనేక పరిశ్రమలు ఉండడంతో, నిత్యం వ్యర్థాలతో కాలుష్య జలాలు రావడంతో, గండి చెరువు ఫుల్ ట్యాంక్ లెవెల్ నిండి ప్రవహిస్తూనే ఉంటుంది. ఎప్పటికప్పుడు వాగు ద్వారా నీరు ప్రవహిస్తేనే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయి, వాగులను పూడ్చి నిర్మాణాలు జరపడంతో ఎక్కడి నీరు అక్కడే పేరుకుపోయి, గ్రామాల ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి,

వాగుల్లో జీవించే జలచరాలు, పక్షులు, జీవజాతులకు ప్రమాదం ఏర్పడుతుంది.

వాగు పరిరక్షణ కోసం, పరిశ్రమలను, తొలగించి పునరావాస, చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు గ్రామస్తులు,

వర్షాకాలంలో వాగు ప్రవాహం ఎక్కువగా పెరుగుతుంది. వెంటనే అధికారులు చర్యలు తీసుకొని గండి చెరువు వాగుని పునర్వృతం చేసేలా ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు గ్రామస్తులు,

వర్షాలు అధికంగా పడడంతో అధిక ప్రవాహ సమయంలో ,నివాసాలు, పొలాలు, ముంపునకు గురయ్యే ప్రమాదం ఏర్పడుతుంది.

అధికార, యంత్రాంగం రంగంలోకి, దిగి పూర్తిస్థాయి సర్వే నిర్వహించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

గ్రామస్తుల వివరణ కోరగా... హైడ్రా అధికారులు తక్షణమే స్పందించి గండిగూడెం, గండి చెరువు వాగులో నిర్మాణాలను, వెంటనే ఆపివేయాలంటూ, చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

సుల్తాన్పూర్ ఇండస్ట్రియల్ ,పార్కులో అనేక కుంటలు, కనుమరుగు అవుతున్నాయి, కాబట్టి తక్షణమే సుల్తాన్పూర్ పరిధిలోని కుంటలను నాలాలను, వాగులను, కబ్జాల నుండి తక్షణమే కాపాడాలని గ్రామాల ప్రజలు తెలిపారు.

ఇంత తతంగం జరుగుతున్న ఇరిగేషన్ అధికారుల జాడ మాత్రం కనుమరుగు అవుతుంది. ఎప్పుడు చూసినా వారి చైర్లకే పరిమితం అవుతారు.

ఎప్పుడు సైట్ విజిట్ చేసిన పాపాన పోలేరు. ఎక్కడ కబ్జాలు అయితే మాకెందుకులే వారి పని వాళ్లు కొనసాగిస్తున్నారు.

తక్షణమే జిల్లా అధికారులు పట్టించుకోని సుల్తాన్పూర్ పరిధిలోని నాళాలు వాగులు కాలువలను చెరువుకుంటలను కాపాడాలి అని గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

# మధ్యాహ్న భోజన నిర్వాహకులపై కలెక్టర్ ఆగ్రహం

✦ మెనూ ప్రకారం భోజనం అందించకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం : సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించకుంటే కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె.హైమావతి మధ్యాహ్న భోజన నిర్వాహకులను హెచ్చరించారు. రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిని పరిశీలించి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం వండుతున్న వంటలను, విద్యార్థులకు రోజువారీగా ఇవ్వాల్సిన మెనూ ను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు వండి పెట్టాల్సిన బగారా అన్నం, మిక్స్ డ్ వెజిటబుల్ కర్రీని వండకుండా సాధారణ అన్నం, మిల్ మేకర్ కర్రీని, చింతపులుసు చారును మాత్రమే వండడంతో పాటు 95 మంది విద్యార్థులకు వండాల్సిన ఏడు కిలోల కూరగాయలకు బదులు చాలా తక్కువ క్వాంటిటీలో వండడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసి మరోసారి పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు నిర్వాహకులు మరోసారి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని కలెక్టర్ కు వ్రాతపూర్వకంగా రాసిచ్చారు. ఎప్పటికప్పుడు భోజనం తయారు





పరిసరాల పరిశుభ్రతపై పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం పరిశీలన చేస్తూ ఉండాలని ఆదేశించారు.

# విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి డిజిటల్ తరగతులు నిర్వహించాలి

: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

: జెడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్





కంది సూర్య మేజర్ న్యూస్ : విద్యార్థుల మేధస్సును వెలికితీయడం కోసం డిజిటల్ తరగతులు కీలకమని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం కంది మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలపై కలెక్టర్ ఆకస్మికంగా దాడి చేశారు. విద్యా, ఆహార నాణ్యత, మౌలిక సదుపాయాలపై విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి తరగతిలో కూర్చొని, ఉపాధ్యాయురాలి బోధనా విధానాన్ని పరిశీలించారు. అనంతరం, స్వయంగా డిజిటల్ క్లాసు నిర్వహించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డిజిటల్ పాఠాలు విద్యార్థుల్లో ఊహాశక్తి, విశ్లేషణా సామర్థ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఈ దిశగా మరింత కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్యం, విద్య, ఆహార నాణ్యతలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని కలెక్టర్ తెలిపారు. నూతన డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు పోషకాహారాన్ని అందించాలని, అందుకు సంబంధించిన నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

పాఠశాల ఆవరణల్లో శుభ్రత, సానిటేషన్ పట్ల నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించిన కలెక్టర్, ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు, హాజరు శాతం గణనీయంగా పెరిగినందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పాఠశాల సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఒక లక్ష రూపాయలతో పాఠశాల మరమ్మత్తులు



తొగుట మేజర్ న్యూస్: మండల పరిధిలోని గుడికందుల గ్రామ ప్రాథమిక పాఠశాల కు గుడికందుల గ్రామానికి చెందిన అమర్నాథ్ రెడ్డి దేవేందర్ రెడ్డి కాంతి కిరణ్ రెడ్డి మరియు మిత్రుల సహకారంతో గుడి కందుల గ్రామ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పాఠశాలలోని కిటికీలు డోర్లు పూర్తిగా చెడిపోవడంతో కొత్తవి అమర్చి మిగిలినవి రిపేర్ చేయించి విద్యార్థులకు మూత్రశాలలు ప్రిపేర్, ఆఫీసులోకి లాంగ్ టేబుల్ ర్యాక్ లు బీరువా మరియు కుర్చీలు అందజేయడం జరిగింది మరియు ఉన్నత పాఠశాల క్రీడామైదానం ప్రాథమిక పాఠశాల మైదానాన్ని గడ్డి తొలగించి గ్రౌండ్ను లెవెల్ చేయడం జరిగింది దాదాపు మొత్తం వీటి ఖర్చు సుమారు లక్ష రూపాయలు.

# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా అనుమతులు మంజూరు చేయాలి

## : పి.ప్రావిణ్య జిల్లా కలెక్టర్

## కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశం

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..... జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని నిర్ణీత వ్యవధిలోగా అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. కలెక్టర్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ (డిపిసి) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కన్వీనర్ గా జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జా నాయక్ వ్యవహరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుకు అవసరమైన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం రూ. 28 లక్షల సబ్సిడీ కి డిపిసి ఆమోదం తెలిపింది. ఈ వర్గాలకు చెందిన యువత పరిశ్రమల స్థాపనలో ముందుండాలని ప్రభుత్వం అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రా మెటీరియల్స్ సరఫరా, భూ కమతాల మంజూరు, విద్యుత్ కనెక్షన్లు అనుమతుల కోసం దరఖాస్తు చేసిన పరిశ్రమల విషయమే సమావేశంలో చేర్చించారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు పూర్తి చేసిన ఫైళ్లను త్వరితగతిన ఆయా శాఖల అధికారులు అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు . ఈ సందర్భంగా



జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జా నాయక్ మాట్లాడుతూ... టీజీ ఐపాస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు జారీ చేసే పక్రియను పరదర్శికంగా జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పిసిబి), హెచ్ఎండిఏ, డిటిసిపి, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్, ఎక్సైజ్ శాఖ విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గుండ్రెడ్డిపల్లిలో సి.ఎం.ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లిలో సి.ఎం.ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో అనేక మంది ప్రజలు పాల్గొని తమ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన వైద్య సలహాలు పొందారు. ప్రత్యేకించి అనేక విభాగాలలో నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా అందించారు. గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆదరణతో స్వీకరించారు. ఈ వైద్య శిబిరం గ్రామ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో, మరియు ప్రాథమిక వైద్యం అందించడంలో కండ్లకోయ లోని సి.ఎం.అర్ హాస్పిటల్ వైద్యులు ముఖ్యపాత్ర పోషించారు. ఈ వైద్య శిబిరం లో సి.ఎం.అర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సాయిశ్రీ, డాక్టర్ శివ,



మార్కెటింగ్ మేనేజర్ దుర్గ ప్రసాద్ రెడ్డి, మార్కెటింగ్ కో ఆర్డినేటర్ రాజ్ నారాయణ, అప్తాల్ అసిస్టెంట్ అనూష , గుండ్రెడ్డిపల్లి గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా కృషితో పేదలకు ఇండ్లు

## కొమ్ముల యాదమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన బి ఆర్ యస్ నాయకులు

చేర్యాల : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వ ర్రెడ్డి కృషితో చేర్యాల మండలంలో అన్ని గ్రామాలలో పేదలకు ఇంది రమ్మ ఇండ్లు మంజూరైనట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ కార్యదర్శి గదరాజు యాదగిరి తెలిపారు. చేర్యాల మండలంలోని కడవేర్గు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు బీ.ఆర్.ఎస్ నాయకులతో కలిసి ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజచేసి ముగ్గుపోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అన్నివర్గాల సంక్షేమానికి కృషిచేస్తున్న ఎమ్మెల్యేకు రోజు రోజుకు అన్నివర్గాల మద్దతు పెరుగుతుందన్నారు. విద్యార్థులు, రైతులు, కార్మికులు ఉ ద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సమస్యలపై ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు రాష్ట్ర, జిల్లా, డివిజ న్, మండలస్థాయి అధికారులతో మాట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ



కార్యదర్శి గదరాజు యాదగిరి, ఇప్పల బాలనర్సయ్య, కొమ్ముల సాయిలు, గదరాజు లింగం, గదరాజు నర్సింహులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో నిందితులను అరెస్టు చేసిన చేర్యాల పోలీసులు

చేర్యాల మేజర్ న్యూస్ : నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు, 180 గ్రాముల గంజాయి స్వాధీనం, హెూండా డియో స్కూటీ %ూ36ఖీ%-9368 రెండు మొబైల్ ఫోన్లు చేర్యాల సిఐ శ్రీను కేసు వివరాలు తెలియపరుస్తూ నిందితుల వివరాలు.

1 నీలం చందు తండ్రి రఘు, వయస్సు 20 సంవత్సరములు, నివాసం చేర్యాల పట్టణం

2 ఆకుల హర్షవర్ధన్ తండ్రి కరుణాకర్, వయస్సు 21 సంవత్సరాలు, నివాసం చేర్యాల పట్టణం

తేదీ 31-07-2025 నాడు ఉదయం పై నిందితులు ఇద్దరు కలసి చేర్యాల పట్టణంలో హెచ్ పి పెట్రోల్ పంపు వెనకాల ఉన్న చెట్లల్లో గంజాయి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులులి వెళ్లి రైడ్ చేసి పై నిందితున్ని పట్టుకొని విచారించగా హైదరాబాద్ లో గుర్తుతెలియని వ్యక్తి నుండి కొనుగోలు చేసుకుని తెచ్చినానని తెచ్చినామని తెలిపినారు. పై నిందితుల వద్ద నుండి గంజాయి, సెల్ ఫోన్లు, స్కూటీ స్వాధీనం చేసుకుని పై నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించడం జరిగిందని చేర్యాల సిఐ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు చేర్యాల సీఐ



శ్రీను మాట్లాడుతూ గ్రామాలలో మరియు హెూటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లుగానే కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447, లకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నవీన్, టాస్క్ ఫోర్స్ పోలీసులు, మరియు చేర్యాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పోల నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు

## : ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కౌడిపల్లి మేజర్ న్యూస్ : కౌడిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పోల నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు గురువారం నాడు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరైయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కోఆప్షన్ నెంబర్ మన్సూర్, సీనియర్ నాయకులు దుర్గా రెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ జగన్, మాజీ జడ్పీటీసీ అమర్ సింగ్, మాజీ సర్పంచ్ లు మహిపాల్ రెడ్డి, కాంతారావు, నాయికోటి రాజు, సంతోస్, మాజీ ఎంపీటీసీ కిషోర్ గౌడ్, సందీప్ కుమార్, రిటైర్డ్ టీచర్ పుండరికం, దుర్గ గౌడ్, రిటైర్డ్ ఎస్ఐ శెట్టయ్య, రామాంజనేయులు, ప్రతాప్ గౌడ్ శ్రీనివాస్, రవిసాగర్, శేకులు , మొగుల గౌడ్ ఆంజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిషనల్ ఎస్పీ సంజీవరావుకి యువజన సంఘం సన్మానం

## – పదవి విరమణ సందర్భంగా శాలువా, మెమొంటోతో సత్కారం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : పదవి విరమణ పొందిన సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ సంజీవ్ రావు ను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్, గౌరవాధ్యక్షులు బి. అశోక్ కుమార్, జిల్లా నాయకులు డాక్టర్ ప్రభుదాస్, ఆంజనేయులు, రమేష్, సురేష్, ఉదయ్, సాగర్ తదితరులు శాలువా కప్పి, మెమొంటో అందజేస్తూ ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందించిన సంజీవ్ రావు కు అంబేద్కర్ యు-వజన సంఘం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# తడి చెత్త పొడి చెత్త పై అవగాహన



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య మరియు వివిధ అభివృద్ధి ప్రణాళికలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రణాళిక లో భాగంగా, గురువారం తూప్రాన్ పరిధిలోని 5వ వార్డులో డబుల్ బెడ్ రూమ్ లలో ఊర కుక్కలను, పిచ్చి కుక్కలను బ్లూ క్రాస్ హైదరాబాద్ చేపట్టారు, 1వ వార్డు వార్డులో తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహణ కల్పించడం జరిగింది. వర్ష కాలం దృశ్య అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పడం వివరించారు , ప్లాస్టిక్ వాడకాన్నినిషేదించాలని ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్ధాల గురించి ప్రజలకు వివరించారు, మరియు మురికి కాలువలు శుభ్రం చేయడం జరిగింది. 1వ వార్డులో మురికి కాలువలో చెత్త చెదారం ప్లాస్టిక్ బాటిల్స్ మొదలగునవి చెరువు లోకి వెళ్ళకుండా జాలీలు వేయడం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. 7వ వార్డులోవాటర్ లో క్లోరినేషన్ టెస్టు నిర్వహించడం జరిగింది, వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేయడం జరిగింది. పట్టణంలో డోర్ టు డోర్ ట్యాప్ కనెక్షన్ సర్వే, మరియు ఆన్లైన్ చేయడం నిర్వహించారు, కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది భాస్కర్, మధు, తదితరులు పాల్గొన్నారు,

# కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిచెన్ షెడ్ ను ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యే

## - దాత పోల నవీన్ కుమార్ ను అభినందించిన ఎమ్మెల్యే సునీత రెడ్డి

కౌడిపల్లి మేజర్ న్యూస్ : కౌడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గ్రామ యువ నాయకులు పోల నవీన్ కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సొంత వ్యయంతో నిర్మించిన కిచెన్ షెడ్ ను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై ప్రారంభించారు.

కార్యక్రమానికి ముందు ఉన్నత పాఠశాలలోనీ సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల మధ్యాహ్న భోజనం నిర్వాహకులు బిల్లులు సకాలంలో రావడంలేదని నీటి సౌకర్యం బాగోలేదని మధ్యాహ్న భోజన కార్మికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రెండు రోజుల్లో పాఠశాలలో బోర్





వెయ్యాలని ఎంపీడీవోను ఆదేశించారు అలాగే విద్యుత్ సంబంధించిన సమస్యను కొత్త ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సునీత రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవ ఎంతో గొప్పదని పోల నవీన్ కుమార్ కిచన్ షెడ్డు ను నిర్మించడం అభినందనీయమని, తన పుట్టినరోజు నాడు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇలా దాతలు ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కలిసి దాత పోల నవీన్ కుమార్ ను శాలువాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి , ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ కలీముల్లా, రాష్ట్ర గౌడజన హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, రిటైర్డ్ ఉద్యగులు ఎస్ఐ శెట్టయ్య, పుందరీకం, నాయకులు మన్సూర్, మైపాల్ రెడ్డి, శ్యాంసుందర్రావు సంతోష్, పురుషోత్తం, సందీప్ కుమార్, సాయ గౌడ్, కిషోర్ గౌడ్, రామాంజనేయులు, రవి సాగర్, ప్రతాప్ గౌడ్, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి డిజిటల్ తరగతులు నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

## - విద్యార్థులకు డిజిటల్ క్లాసునుబోధించిన కలెక్టర్ - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మికతనికి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...ఈ సందర్భముగా విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం తదితర అంశాలపై కలెక్టర్ పరిశీలించారు . ప్రభుత్వ పాఠశాలలలో సకలసదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తరగతిలో విద్యార్థులతో కలిసి కూర్చుని ఉపాధ్యాయురాలు బోధించే విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, తాను కూడా విద్యార్థులకు డిజిటల్ తరగతిని బోధించారు. విద్యార్థుల మేధస్సును వెలికితీయడం కోసం డిజిటల్ పాఠాలు కీలకమని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ దిశగా కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్యం , విద్య , ఆహార నాణ్యతలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ





వహించిందని , నూతన డైట్ మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి మంచి ఆహారాన్ని అందించాలని సూచించారు, ఆహార నాణ్యతను పరిశీలించారు . పాఠశాల ఆవరణలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహిస్తూ ఉండాలని,సూచించారు. పిల్లల యొక్క మేధస్సును వెలికి తీయడం కోసం డిజిటల్ క్లాసులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ బడుల్లో గణనీయంగా విద్యార్థుల అడ్మిషన్లు, హాజరు శాతం పెరిగినందున అందుకు అనుగుణంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని పాఠశాలఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటైన, సహారా గ్రామీణ ఆరోగ్య కేంద్రం

వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్: వట్టిపల్లి మండల కేంద్రంలో సుమారు రెండు నెలల క్రితం సహార గ్రామీణ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసినారు . ఈ ఆరోగ్య కేంద్రంలో ఒక ఎంబిబిఎస్ డాక్టర్ ,ఒక నర్సు ఉండి రోగస్తులకు ప్రతినిత్యం ఉచిత సేవలు అందిస్తున్నారని .డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఎంబిబిఎస్ గారు తెలియజేసినారు .ఒక ఎలక్ట్రికల్ ఆటో కూడా ఉచితంగా రావడానికి ,ఇంటికి వెళ్లడానికి సహకరిస్తున్నారు. ఫార్మసీ మరియు డయాగ్నోస్టిక్ సేవలు తక్కువ ధరకు అందిస్తున్నారు. ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, పక్షవాతము, కీళ్లనొప్పులు, మొదలగు వ్యాధులకు నయం చేయుచున్నారు. ప్రతి శుక్రవారం జనరల్ ఫిజీషియన్ ,కార్డియాలజిస్ట్ గుండె సంబంధిత, డాక్టర్లు అందుబాటులో ఉంటారని మందులు 20% నుండి 30% వరకు డిస్కౌంట్ సదుపాయం కలదు . ఏదైనా పెద్ద సమస్య ఉంటే సంగారెడ్డి వరకు ఉచిత ప్రయాణానికి ఆటో సౌకర్యం కల్పిస్తామన్నారు. ఏవైనా వైద్య వివరాలకు డాక్టర్ నంబరు 9 3 9 0 9 1 4 0 3 1 ఫోన్ ద్వారా సలహాలు పొందవచ్చు అన్నారు. ఆటో అవసరపడితే 9 1 2 1 7 6 8 4 0 7 ఫోన్ చేయవచ్చు. ఇది కేంద్ర




ప్రభుత్వం ద్వారా నడుపుతున్న సంస్థ. ఈ సంస్థ కు అనుకూలమైన స్థలమును ఏర్పాటు చేసిన, శ్రీ వెంకట కాజా ఆశ్రమ పెద్దలకు ధన్యవాదములు. ఈ సహారా ఆరోగ్య కేంద్రము అందిస్తున్న సేవలను, ప్రజలు చక్కగా వినియోగించుకొనగలరని, డాక్టర్ మధుసూదన రెడ్డి ,సంస్థ పెద్దలు కోరుచున్నారు.

# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ :నిజాంపేట మండలం చల్మెడ గ్రామ తాజా మాజీ ఎంపిటిసి నంద్యాల బాల్ రెడ్డి మంజుల, ల కుమార్తె నిఖిత నిశ్చితార్థానికి గురువారం మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్,సొసైటీ చైర్మన్ బాజా బిజ్జా సంపత్,బిఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు రంజిత్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, బజార్ చిన్న తిరుమల గౌడ్, పన్యాల వెంకటరెడ్డి,నాయిని మహేష్,లక్ష్మణ్,ఆకుల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డోలరహణ వేడుక కార్యక్రమం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని జంబి గి (కే) గ్రామానికి చెందిన పిరప్ప ముద్దుల మనవడు తొట్టెల కార్యక్రమం గురువారం నాడు మండలంలోని రాయికోడ్ మండలం అల్లాపూర్ గ్రామంలో అద్భుతమైన ఉత్సాహంతో డోలరహణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో బంధుమిత్రులు ఆశీస్సులతో నామకరణం డోలారం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల నాయకులు బాలరాజ్ ,మహంకాళి,విలేకరి హన్మంత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వెచ్చేసినా ప్రతి ఒక్కరికీ విందును ఏర్పాటు చేశారు. ఈయొక్క కార్యక్రమంలో పాల్గొని బంధువులు స్నేహితులు పాల్గొని చిన్నారుని ఆశీర్వదించారు.

# ఎమ్మెల్యే కృషితో నిరుపేదలకు ఇండ్లు మంజూరు : మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి



మద్దూర్/మేజర్ న్యూస్: జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషితో నిరుపేదలకు ఇండ్లు మంజూరు అయ్యాయని ఉమ్మడి మద్దూరు మండల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని సలకాపూర్, రేబర్తి గ్రామాలలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషితో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించారని అన్నారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, సలాకాపూర్ గ్రామ సర్పంచ్ ఫోరం మాజీ మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జంగిల్ కమలాకర్, బి ఆర్ ఎస్ యూత్ మండల ప్రెసిడెంట్ గూడ రవీందర్ రెడ్డి, మండల నాయకులు బియ్యం రమేష్, బోడపట్ల రాజు, గవ్వల గణేష్, సీనియర్ నాయకులు గూడ రాజిరెడ్డి, తాళ్లపల్లి కిష్టయ్య, గడిపే అనిల్, బాల్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సంతోష, మహేష్, ప్రసాద్, బాబు, నీరటి రమేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై శ్రద్ధ పెట్టాలి కలెక్టర్

● ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలి ● నిజమైన అర్హులైన పేదలకు మాత్రమే ఇల్లు కేటాయించాం....
● ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి ● పరిసరాలు పరిశుభ్రత ఫ్రైడే -డ్రై డే
● కచ్చితంగా అమలు కావాలి ● జిల్లాలో ఎరువులు పురుగు మందులు కొరతలేదు
● రైతులకు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులు పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు
● అల్లాదుర్గం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....గడి పెద్దాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,ముస్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, గ్రామంలో శానిటేషన్ ,పశువైద్యశాల మరియు ఫర్టిలైజర్ దుకాణాలను పరిశీలించిన కలెక్టర్ ప్రజా ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని, నిజమైన అర్హులైన పేదలకు మాత్రమే ఇల్లు కేటాయించామని, పరిసరాల పరిశుభ్రత, ఫ్రైడే డ్రైడే కచ్చితంగా అమలు కావాలని, జిల్లాలో ఎరువులు పురుగు మందులు కొరకు లేదని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.గురువారం అల్లాదుర్గ్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా గడి పెద్దాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను పరిశీలించారు. స్టోర్, రక్త పరీక్ష గది, ఓపి రిజిస్టర్. పరిశీలించారు. జ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాల నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఎంతమంది రోగులు వైద్య









సేవలకు వస్తున్నారని వైద్యుల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముస్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద లబ్దిదారులకు నీడ కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యం తో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే విధంగా లబ్దిదారులును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. త్వరిత గతిన ఇండ్లు నిర్మించుకొని సొంతింటి కల నెరవేర్చుకోవాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఫ్రైడే-డ్రై డే ఖచ్చితంగా అమలు చేయాలని , కలెక్టర్ పలు సూచన చేశారు. ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలించారు.దుకాణదారులు నిబంధనలు పాటించాలని అన్నారు. స్టాకు రిజిస్టర్లు, కొనుగోలు చేసిన రైతులకు ఇస్తున్న రసీదులు పరిశీలించారు. ఎరువుల స్టాకు వివరాల బోర్డులు, ధరలు పట్టికను పరిశీలించారు. పట్టా లేని రైతులకు ఆధార్ ఆధారంగా అవసరం మేరకు యూరియా ఇవ్వాలని సూచించారు. ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పశుసంపద ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ ముసలాపూర్ పశువుల ఆసుపత్రిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వాక్సిన్ నిల్వలు, తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పశువులకు అందించాల్సిన టీకాలు (వాక్సిన్లు) సమయానికి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు రైతుల ఆర్థికాభివృద్ధి కూడా కొనసాగుతుందని పేర్కొన్నారు. అలాగే, అవసరమైన మందులు, టీకాలు అందుబాటులో ఉండేలా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యను చంపిన భర్తకు యావజ్జీవ జైలు శిక్ష : పోలీస్ కమీషనర్....అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గట్టు వీరేష్ రెడ్డి తండ్రి రంగారెడ్డి, వయస్సు 34 సంవత్సరాలు, నివాసం రాయచూర్, రాష్ట్రం కర్ణాటక కు చెందిన ఫిర్యాది దారుని చెల్లెలు ఇందిరాను గంగసాని శ్రీనివాస్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి వయస్సు 42 సంవత్సరాలు గ్రామం విఠలాపురం మండల%శీ% చిన్నకోడూరు సిద్ధిపేట జిల్లాకు చెందిన నేరస్తునికి కట్న కానుకలు ఇచ్చి ఘనంగా వివాహం జరిపించినారు. కొన్ని రోజులు సంసారం సాఫీగానే సాగింది తర్వాత భర్త అత్తమామలు ఆడపడుచులు అదనపు కట్నం తీసుకొని రమ్మని మానసికంగా శారీరకంగా హింసించినారు. 09 ఏప్రిల్ 2019 నాడు రాత్రి 10 గంటల సమయంలో ఇందిరా వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పదివేల రూపాయలు అదనపు కట్నం కావాలని లేకుంటే బంగారం గుంజుకుంటామని బెదిరిస్తున్నారని తెలిపినది. 10 ఏప్రిల్ 2019 ఉదయం 6 గంటలకు ఇందిరా చనిపోయిందని ఫోను రాగానే ఫిర్యాది తన కుటుంబ సభ్యులు కలసి విఠలాపూర్ కు వచ్చి చూడగా ఫిర్యాదు చెల్లెలు ఇందిరా చనిపోయి ఉన్నది . ఇందిరా మృతదేహాన్ని చూసిన తర్వాత పై నేరస్తుడు గొంతు పిసికి తన చెల్లెలు ఇందిరాను చంపినాడని ఫిర్యాదు దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్ఐ అశోక్, కేసు నమోదు చేసినాడు, అప్పటి రూరల్ సీఐ వెంకట్ రామయ్య కేసు పరిశోధన ప్రారంభించి పై నేరస్తుని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది. కేసు పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది.ఆ రోజు నుండి నేటి వరకు సిద్ధిపేట జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు లో కేసు విచారణ జరిగింది. గురువారం రోజున జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తుని పై నేరం రుజువైన అందున పై నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్ష తో పాటు 2,000 రూపాయల జరిమాన. విధించారు.నేరస్థునికి జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీవన్ రెడ్డి తన వాదనలు వినిపించారు, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, కోర్టు కానిస్టేబుల్ రవి, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, కీలక పాత్ర పోషించారు. ఏసీపీ రవీందర్ రెడ్డి, రూరల్ సీఐ శ్రీను, అప్పటి చిన్నకోదూర్ ఎస్ఐ బాలకృష్ణ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సాక్షులు కోర్టులో సాక్ష్యం చెప్పే సమయంలో మోటివేట్ చేయడం జరిగింది. కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు కానిస్టేబుల్ రవి, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, రూరల్ సీఐ శ్రీను, అప్పటి చిన్న కోదూర్ ఎస్ఐ బాలకృష్ణ, చిన్నకోదూర్ ఎస్ఐ సైఫ్ అలీ లను పోలీస్ కమీషనర్ అభినందించారు. త్వరలో రివార్డు అందజేస్తామని తెలిపారు.

# అన్నాసాగర్‌లో కల్తీ కల్లు

-ప్రధాన రహదారికి అనుకొని కల్లు దుకాణం నిర్వహణ
-తయారీ ఒకచోట...అమ్మకాలు మరోక చోట
- నిబంధనలకు విరుద్ధంగా కల్లు తయారీ
-అధికారుల తీరుపై అనుమానాలు



అందోల్ మేజర్ న్యూస్: ప్రధాన రహదారి ప్రక్కనే అన్నాసాగర్ కల్లు దుకాణంలో కల్తీ కల్లు విచ్చల విడిగా విక్రయాలు జరుపుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రానికి కి.మీ దూరంలో ఎక్సైజ్ కార్యాలయం ఉన్నప్పటికిని ఒక్కసారి కూడా కల్తీ కల్లు విషయమై దాడులు నిర్వహించకపోవడం శోచనీయం. కూకట్‌పల్లి ప్రాంతంలో కల్తీకల్లు కాటుకు ప్రాణాలు కోల్పోయినా స్థానిక అధికారులు మాత్రం కల్తీకల్లుపై దృష్టి పెట్టకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. జోగిపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఏడాదిగా ఒక్క కల్లు దుకాణంపై కూడా తనిఖీలు నిర్వహించకపోవడంలో అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. ఎక్సైజ్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా కల్లును తయారుచేసి విక్రయిస్తున్నా వారిపై చర్యలు తీసుకొవడంపై జోగిపేట ఎక్సైజ్ శాఖ అధికారులు విఫలమయ్యారు. మండల పరిధిలోని ప్రధాన రహదారికి అనుకొని అన్నాసాగర్ వద్ద నిర్వహిస్తున్న కల్లు దుకాణంలో కల్తీ కల్లు విక్రయాలు జోరుగా కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చెట్ల నుంచి తీసిన కల్లు అటుంచి కేవలం పేస్ట్ ద్వారా కృత్రిమ కల్లును తయారు చేసి అందులో డైజోఫాంను కలిపి విక్రయాలు జరపుతున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అధికారుల అండదండలతో అక్రమార్కులు అందిన కాడికి దోచుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. గ్రామానికి చెందిన వారే కాకుండా పట్టణానికి చెందిన వారు సైతం ఇక్కడికి వచ్చి కల్లును డబ్బాలలో, ప్యాకెట్‌లలో తీసుకేళ్తుంటారు. ఈ కల్లు దుకాణంలో రెండు రకాల కల్లును విక్రయిస్తున్నారు. ఒక సీసా కల్లు ధర రూ.10లు ఉండగా, మందు కలిపిన కల్లు సీసా ధర రూ.20లకు నిర్ణయించి విక్రయాలు జరుపుతున్నారు.

**కల్లు దుకాణం ముందే ప్రమాదాలు :** మండల పరిధిలోని అన్నాసాగర్ బస్టాండ్ వద్ద ప్రధాన రహదారికి అనుకొని నిబంధనలకు విరుద్ధంగా కల్లు దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. కల్లు త్రాగి బస్సు, ఆటోల కోసం వెళ్లే ప్రయాణీకులు చాలా సార్లు ప్రమాదాలకు గురైన సంఘటనలున్నాయి. ఈ సంఘటనల్లో ప్రాణాలు కూడా కోల్పోయిన కేసులున్నాయి. కల్లును సేవించి వస్తున్న వారు ప్రయాణీకులపై అసభ్యంగా ప్రవర్తించిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. కల్లు దుకాణాన్ని ప్రధాన రహదారి పక్క నుంచి తొలగించాలని, ప్రమాదాల నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

**– కల్లు అక్రమ రవాణా :** అన్నాసాగర్ కల్లు దుకాణాన్ని నిర్వహించుకునేందుకు ఎక్సైజ్ శాఖ అధికారుల నుంచి అనుమతి తీసుకున్నారు. కానీ దుకాణ ం వద్దనే కల్లును తయారు చేసి విక్రయించుకొవాలన్న నిబంధన ఉండగా, అవేవి పట్టించుకొకుండా నిర్వహకులు వ్యవహరిస్తున్నారు. కల్లు తయారీని వేరోక చోట తయారు చేసి, ఆటోలో కల్లు సీసాలతో కూడిన పెట్టెలను దుకాణం వద్దకు రవాణా చేస్తున్నారు. కల్లు రవాణా చేయడమే విరుద్ధమేనని తెలిసినా, అవేవి పట్టించుకొకుండా నిర్వహకులు వ్యవహరిస్తుంటే, అన్ని తెలిసినా అధికారులు మౌనంగా ఉండడంపై పలు అనుమానాలకు తావిస్తోంది.

## గంజాయి సాగు చేసిన నిందితునికి ఐదేళ్ల జైలు
### సంగారెడ్డి జిల్లా కోర్టు సంచలన తీర్పు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : అక్రమంగా గంజాయి సాగు చేసిన నిందితుడికి సంగారెడ్డి జిల్లా కోర్టు ఐదేళ్ల కారాగార శిక్ష, రూ. 25,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. ఎక్సైజ్ సీఐ నజీర్ పాషా తెలిపిన వివరాల ప్రకారం ు మునిపల్లి మండలం పెద్దలోని మన్నె రాములు అనే వ్యక్తి, 2022లో తన భూమిలో 36 గంజాయి మొక్కలను సాగు చేస్తూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డాడు. అప్పట్లో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

**కఠిన శిక్షే ఎదురైంది:** ఈ కేసుకు సంబంధించి వాదోపవాదాలు విన్న అదనపు జిల్లా న్యాయమూర్తి జయంతి గురువారం తీర్పు వెలువరించారు. నేరం ర–ుజువుకావడంతో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.25,000 జరిమానా విధించారు.

**హెచ్చరిక:** ఈ సందర్భంగా సీఐ నజీర్ పాషా మాట్లాడుతూ ు “ఎవరైనా గంజాయి సాగు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవు. చట్టానికి ఎవరూ అతీతులు కారు” అని స్పష్టం చేశారు.